మినీ కథ

# "సారీ భానూ"

ఋషిశ్రీ కోరా

"క్రొత్త సినిమాలంతగా బాగోటంలేదు, ఏదైనా పాత సినిమా కెళ్దాం భానూ?" అంది సరోజ. పాతసినిమా కావటాన జనం అంతగా లేరు. ఆట మొదలవట్టానికింకా పది నిమిషాల టైముంది. హాలు లోపల సిగరెట్ కాల్చటం నిషేధం — అందుచేత సరోజను హాలులోపల కూర్చోమని చెప్పి బయటకు నడిచాడు భానుమూర్తి.

స్క్యాస్‌రీలు మొదలవటంతో హాలులోపల ప్రవేశించాడు భానుమూర్తి. సరోజ భుజం మీద చెయ్యివేస్తూ కూర్చున్నాడు. వెంటనే సరోజ వణుకుతూ "ఏయ్ మిస్టర్! ఇదేమిటి? నా ప్రక్కన వచ్చి కూర్చున్నావ్? లే, ముందు నీకేమైనా మేనర్సుందా?" అని అరచింది. సరోజకు ఆవలిప్రక్కనున్న స్త్రీ "అన్ని సీట్లు ఖాళీలుండగా ఆడవాళ్ళ ప్రక్కకొచ్చి కూర్చోడానికెంత ధైర్యం?" అని అంది. పది మంది దాకా జనం ప్రోగయ్యారు. ఒకరు "స్కౌండ్రిలూ జేమో"నసీ, మరొకరు "వెధవ! బాగా త్రాగొచ్చినట్లున్నాడండీ!" అనీ, వేరొకరు "పోలీసుల్ని పిలవండనీ" ఎవరి నోటికొచ్చింది వారంటున్నారు.

భానుమూర్తికి నోటివెంట మాట రాలేదు. అసలు తను కూర్చుంది సరోజ ప్రక్కనేనా? అని అనిపించి సరోజవైపు చూశాడు. సందేహం లేదు సరోజే! మరి....మరి ఇదేమిటి? పరుగులాంటి నడకతో హాలునుంచి బయటికొచ్చేడు భానుమూర్తి.

సరోజమీద బాగా కోపమొచ్చింది. కాలేజీలో నిలదీసి అడగాలని అనుకున్నాడు. మరురోజుదయం సరోజే భానుమూర్తి రూమ్ కొచ్చింది.

"సారీ! భానూ!! రాత్రి నా పక్కన కూర్చుంది మా అత్తయ్య. ఆమె కూడా యీ సినిమాకే వస్తుందని నేనూహించ లేదు. మన విషయం కూడా ఇంట్లో తెలియదు కదా! అందుకని అలా ప్రవర్తించాను. నన్ను క్షమించు భానూ!" అంటూ అతని వళ్ళో వాలిపోయింది సరోజ. □

# అగ్నిశిఖ



ప్రఫుల్లచంద్ర

గుణశేఖర్ డిగ్రీ కాగితాన్ని చూచి నవ్వుకున్నాడు! కానీ....ఆ డిగ్రీకోసం ఒకప్పుడు ఎంత ఆరాటం! ఎంత ఆప్పు? దాన్ని మొదటి సారి చేతుల్లోకి తీసుకున్నప్పుడు ఎంత గర్వం! స్వర్గాన్ని తెరిచే తాళంచెవి చేతిలో పడినట్టు!